కాలజ్ఞానం

వారఫలం

ఫిబ్రవరి 12 నుంచి 18, 2023 వరకు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈ వారం పెండింగ్ పనుల్లో చాలా భాగం పూర్తవుతాయి. ఉద్యోగంలో పురోగతి ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. ఫ్లాట్ కొనాలనే ఆలోచన చేస్తారు. మీ దగ్గర గతంలో డబ్బు తీసుకున్నవారు తిరిగి తెచ్చి ఇస్తారు. అక్రమ సంబంధాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యానికి ఢోకా లేదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. వ్యాపారులు తేలికగా లాభాలు ఆర్జిస్తారు. ప్రేమలో ఉన్నవారు పురోగతి సాధించే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలంగా సఫలమవుతాయి. ఆర్థిక లావాదేవీలకు అనుకూలమైన సమయం. భాగస్వామ్య వ్యాపారాలకు బాగా కలిసి రావడానికి అవకాశం ఉంది.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

ఉద్యోగంలో సానుకూల మార్పులకు సంబంధించి అనుకూలమైన సమాచారం అందుతుంది. చిన్ననాటి స్నేహితులతో సరదాగా గడుపుతారు. ఆరోగ్యానికి, ఆదాయానికి లోటు ఉండదు. భార్యాపిల్లలతో కలిసి కొనుగోళ్లు చేస్తారు. తిప్పట ఎక్కువగా ఉన్నా, కొన్ని ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తవుతాయి. దూరపు బంధువులతో పెళ్లి సంబంధం కుదురుతుంది.  సహోద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తారు. వ్యాపారులు శ్రమ పడాల్సి ఉంటుంది. బ్యాంకింగ్ న్యాయ, పోలీస్, మిలిటరీ  రంగంలో ఉన్నవారికి సమయం అనుకూలంగా ఉంది. ఎంత ప్రయత్నించినా ప్రేమ వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ముందుకు వెళ్లవు.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

నిరుద్యోగులకు దూర ప్రాంతంలో ఆశించిన ఉద్యోగం లభించే అవకాశం ఉంది. నవమ రాశి శని కారణంగా ప్రతి పనీ అనుకూలం అవుతుంది. ఆదాయం మెరుగుపడుతుంది. ఆరోగ్యం జాగ్రత్త. స్నేహితులతో విందులు వినోదాల్లో పాల్గొంటారు. ఆదాయానికి సంబంధించిన కొన్ని పెండింగ్ పనుల్ని పూర్తి చేస్తారు. ఉద్యోగంలో ఒత్తిడి ఉంటుంది. పెళ్లి ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ పిల్లల్లో ఒకరికి మంచి కంపెనీలో ఉద్యోగం లభించే అవకాశం ఉంది. ఆకస్మిక ధనలాభ సూచనలున్నాయి. కామర్స్, బ్యాంకింగ్, ఆర్థిక రంగ నిపుణులకు సమయం బాగుంది. ఇల్లు కొనే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగవు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

సమయం అనుకూలంగా ఉంది. మీ ఉద్యోగ ప్రయత్నాలు, వివాహ ప్రయత్నాలు ఈ వారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. కొత్త ఆదాయ మార్గాలు మీ ముందుకు వస్తాయి. ఉన్నత విద్య కోసం సంతానంలో ఒకరు దూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంది. మధ్య మధ్య అనారోగ్యాలు తప్పకపోవచ్చు. శుభకార్యాలు జరిగే సూచనలున్నాయి. బంధుమిత్రుల నుంచి ఊహించని విధంగా సహాయం అందుతుంది. వృత్తి, వ్యాపారాల్లో ఉన్నవారు లాభాలు ఆర్జించే అవకాశం ఉంది. తిప్పట ఎక్కువగా ఉన్నా కొన్ని పనులు పూర్తి చేస్తారు. ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన ఫలితం కనిపించదు. రియల్ ఎస్టేట్ వారికి, బ్యాంకర్లకు సమయం బాగుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఆర్థిక వ్యవహారాలలో ఈ వారం చాలావరకు అనుకూలంగా ఉంది. కుటుంబంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలకు బెదిరిపోకండి. కోపతాపాలను అదుపులో ఉంచుకోండి. కొత్త ఆదాయ మార్గాలకు ప్రయత్నాలు చేస్తారు. కొత్త స్నేహితులు పరిచయమవుతారు. రియల్ ఎస్టేట్ వారికి కలిసి వచ్చే సమయం ఇది. బంధువులతో విభేదాలు తలెత్తే అవకాశం ఉంది. వ్యాపారులు శ్రమ మీద రాణిస్తారు. రాజకీయాలు, సామాజిక సేవా రంగాలవారికి సమయం అనుకూలం. ప్రేమ వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. ఉద్యోగానికి సంబంధించి విదేశాల నుంచి ఆశించిన సమాచారం అందుతుంది. ఆర్థిక లావాదేవీలు సత్ఫలితాలనిస్తాయి. ఆరోగ్యం పరవాలేదు.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ముఖ్యమైన వ్యవహారాల్లో ఈ వారం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. పెండింగ్‌లో ఉన్న ప నుల్లో కొన్ని పూర్తవుతాయి. పెళ్లి ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి. ఉద్యోగంలో ఆశించిన మార్పు లు చోటు చేసుకుంటాయి. తోబుట్టువులు ఒకరితో విభేదాలు తలెత్తే అవకాశం ఉంది. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి ఆశించిన శుభవార్త అందుతుంది. సంతాన యోగానికి అవకాశం ఉంది. స్నేహితు ల్లో ఒకరు మోసం చేసే సూచనలున్నాయి. ఆరోగ్యానికి ఢోకా లేదు. ఆదాయానికి కొరత లేదు. వ్యాపా రులు ఆశించిన స్థాయిలో పురోగతి చెందుతారు. ప్రేమ వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. ఆహా ర, ఆతిథ్య రంగంలోనివారికి అనుకూల సమయం.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

గ్రహ సంచారం ఆశించినంతగా అనుకూలంగా లేనందువల్ల ఈ వారం మిశ్రమ ఫలితాలు అనుభవాని కి వస్తాయి. ఉద్యోగంలో అధికారుల మెప్పు పొందుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. అవివాహి తులకు వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విదేశాల నుంచి ఆశించిన సమాచారం అందుతుంది. ఆదాయం పెరిగే అవకాశం ఉంది కానీ, అనవసర ఖర్చులకు కళ్లెం వేయాల్సి ఉంటుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. అక్రమ సంబంధాలకు దూరంగా ఉండండి. వ్యాపార వర్గాలకు సమ యం అనుకూలంగా ఉంది. ప్రేమ వ్యవహారాల్లో ముందుకు పోవడం మంచిది కాదు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆస్తి వివాదం ఒకటి సానుకూలంగా పరిష్కారం అవుతుంది. తలపెట్టిన పనులన్నీ పూర్తవుతాయి. ఉ ద్యోగుల మీద అదనపు బాధ్యతలు పడతాయి. కొత్త నిర్ణయాలకు, కొత్త ప్రయత్నాలకు అనుకూలమ యిన సమయం. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు అదుపు తప్పుతాయి. వ్యాపారులు సునాయాసంగా అభివృద్ధి చెందుతారు. డాక్టర్లు, టెక్నాలజీ నిపుణులు, సా మాజిక సేవా రంగాల్లో ఉన్నవారికి సమయం అనుకూలంగా ఉంది. ఆరోగ్యం చాలావరకు మెరుగుప డుతుంది. ప్రేమ వ్యవహారాల్లో దూసుకుపోతారు. పరిచయస్థులతో పెళ్లి సంబంధం కుదురుతుంది. ఆదాయం పెంచుకోవడానికి కొత్త మార్గాలు ఆలోచిస్తారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగంలో కొన్ని సానుకూల మార్పులు, చేర్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. దూర ప్రాంతం లో ఉన్న పిల్లల నుంచి శుభవార్తలు వింటారు. సమాజంలో పలుకుబడి కలిగినవారితో పరిచయాలు ఏర్పడతాయి. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థికాంశాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాల్లో విపరీతంగా ఒత్తిడి పెరుగుతుంది. వ్యా పారులు బాగా శ్రమ పడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలలో మరో అడుగు ముందుకు వేస్తారు. ఐ.టి నిపుణులకు, అధ్యాపకులకు అన్ని విధాలా బాగుంటుంది. ముఖ్యమైన నిర్ణయాలలో స్నేహితుల సూచనలను కూడా తీసుకోవడం మంచిది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

ప్రధాన గ్రహాలు అనుకూలంగా ఉన్నందువల్ల ఆస్తి, ఆదాయ వ్యవహారాలు సానుకూలంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఆరోగ్యం విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. తలచిన పనుల్లో కొన్ని నెరవేరి సంతృప్తిని కలిగిస్తాయి. ఆస్తుల కొనుగోలు మీద ఆసక్తి చూపిస్తారు. ఆదాయం నిలకడగా ఉం టుంది. కొన్ని అప్పులు తీరుస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగంలో అధికా రుల ప్రశంసలు అందుకుంటారు. ప్రేమ వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. రాజకీయ నాయకులు , సామాజిక రంగంలోని వారు అభివృద్ధి సాధిస్తారు. పెళ్లి సంబంధం కుదురుతుంది. ఇప్పుడు తీసుకు న్న నిర్ణయాలు మున్ముందు సత్ఫలితాలనిస్తాయి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

నిరుద్యోగులకు సొంత ఊరులోనే మంచి ఉద్యోగం లభించే అవకాశం ఉంది. ఉద్యోగులకు ప్రమోష న్ లభించవచ్చు. ఆరోగ్యం కుదుటపడడమే కాకుండా, ఆదాయం పెరుగుతుంది. అనుకోకుండా రాజ కీయ నాయకులతో పరిచయాలు ఏర్పడతాయి. పలుకుబడి పెరుగుతుంది. ఎక్కువ రోజులు ఆధ్యా త్మిక చింతనలోనే గడుపుతారు. అక్రమ సంబంధాలకు దూరంగా ఉండండి. వ్యాపారులు కొత్త నిర్ణ యాలతో పురోగతి చెందుతారు. డాక్టర్లకు, టెక్నాలజీ నిపుణులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మిత్రులతో విభేదాలు తలెత్తే సూచనలున్నాయి. ప్రేమ వ్యవహారాల్లో ఆచి తూచి అడుగు వేయడం మంచిది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. హామీలు ఉండవద్దు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఉద్యోగ, వివాహ ప్రయత్నాలకు ఇది అనుకూల సమయం. వారమంతా ప్రశాంతంగా గడిచిపోతుంది. ఒక శుభ పరిణామం చోటు చేసుకుంటుంది. బంధుమిత్రులతో సరదాగా గడుపుతారు. దూర ప్రాంతంలో ఉన్న సంతానం నుంచి శుభవార్తలు వింటారు. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులతో కాలక్షేపం చేస్తారు. వ్యాపారులు శ్రమ మీద పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త. వృత్తి నిపుణులకు, రియల్ ఎస్టేట్‌వారికి బాగుంటుంది. ఎవరితోనూ వాద వివాదాలకు దిగవద్దు. ప్రేమ వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. సంతానం కలిగే సూచనలు కనిస్తున్నాయి.